ఆధ్యాత్మికతతోనే ప్రశాంతమైన జీవితం

■ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

బాన్సువాడ టౌన్, ఫిబ్రవరి 21 : ఆధ్యాత్మికతతోనే ప్రశాంతమైన జీవనాన్ని గడుపవచ్చని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. బాన్సువాడలోని సంగమేశ్వర కాలనీలో రూ.25 లక్షలతో నిర్మించిన దుర్గాదేవి ఆలయం ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవ కార్యక్రమంలో బుధవారం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవంలో పాల్గొడం తన అదృష్టమని అన్నారు. కార్యక్రమంలో మల్లారం లింగేశ్వర ఆశ్రమం పీఠాధిపతి తపస్వి బాలయోగి పిట్ల కృష్ణ మహరాజ్, మున్సిపల్ చైర్మన్ గంగాధర్, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి, మండల సీనియర్ నాయకులు దొడ్ల వెంకట్‌రాంరెడ్డి, వైస్ చైర్మన్ జుబేర్, కౌన్సిలర్ సరితా తదితరులు పాల్గొన్నారు.

బస్సుల కోసం ప్రయాణికుల అవస్థలు

కామారెడ్డి, ఫిబ్రవరి 21 : కామారెడ్డి ప్రయాణ ప్రాంగణంలో రోజు రోజుకు పెరుగుతున్న ప్రయాణికుల రద్దీ.. దీనికి తోడు మేడారం జాతరతో బస్సు సర్వీస్‌లన్నీ అటువైపు వెళ్లగా ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పెట్టడంతో చాలా మంది మహిళలు బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే మహిళలు కూర్చోవడం, డబ్బులు చెల్లించి ప్రయాణించే పురుషులు నిలబడి వెళ్తున్నారు. బస్సులు లేకపోవడంతో బస్టాండ్‌లో గంటల కొద్దీ బస్సుల కోసం ఎదురు చూస్తున్నారు. గమ్యస్థానాలకు ఎప్పుడు చేరుతామోనని ప్రయాణికులు తల పట్టుకుంటున్నారు.

కామారెడ్డిలోని బస్టాండ్‌లో బస్సు కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు

కొత్త ఓటర్లను నమోదు చేయించాలి

■ కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

కామారెడ్డి,ఫిబ్రవరి 21 : జిల్లాలో అర్హులైన వారిని ఓటరుగా నమోదు చేయించాలని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. డూప్లికేట్ కార్డులు, ఫొటో సిమిలర్ ఎంట్రీ, మరణించిన ఓటర్ల పేర్లను తొలగించి తుది ఓటరు జాబితాను ఈ నెల 8న విడుదల చేశామన్నారు. కాగా ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిష్కరించామన్నారు. పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ చివరి రోజు వరకు ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. బూత్ స్థాయిలో ఏజెంట్లను నియమించుకొని అర్హులైన యువత ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కలిగించాలన్నారు. బూత్ స్థాయిలో తుది ఓటరు జాబితాను పరిశీలించి ప్రముఖుల పేర్లు తొలగిపోకుండా చూడాలన్నారు. మార్పులు, చేర్పులు, బోగస్ ఓటర్లు ఉంటే దృష్టికి తీసుకురావాలన్నారు. తొలగింపునకు ఫారం 7 ద్వారా దరఖాస్తు చేయాలని సూచించారు. జిల్లాలో 791 పోలింగ్ కేంద్రాలకు అవసరమైన బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్ల ప్రథమ స్థాయి పరిశీలన పూర్తయిందని, త్వరలో వీటిపై అధికారులకు శిక్షణ ఇస్తామని చెప్పారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ఖాసిం అలీ, జూకంటి ప్రభాకర్‌రెడ్డి, మదన్‌లాల్ జాదవ్, హరిలాల్ నాయక్, మహ్మద్ జఫ్ఫార్‌ఖాన్, అనిల్‌కుమార్, నరేందర్, గజం నిరంజన్, ఎన్నికల పర్యవేక్షకులు అనిల్ కుమార్, ఇందిర ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

ప్రారంభమైన పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు

భిక్కనూరు, ఫిబ్రవరి 21 : దక్షిణ ప్రాంగణంలో పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. మొదటి సంవత్సరంలో 166 మందికి గాను 160 మంది విద్యార్థులు హాజరయ్యారని ప్రిన్సిపాల్ సుధాకర్ గౌడ్ తెలిపారు. పరీక్ష జరుగుతున్న విధానాన్ని ఆయన బుధవారం పర్యవేక్షించారు. ఆయన వెంట ఫిజిక్స్ హెడ్ డాక్టర్ హరిత లక్కరాజు, ఏపీఆర్వో సరిత, డాక్టర్ అంజయ్య, శ్రీమాత తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలను పాటించాలి

కామారెడ్డి, ఫిబ్రవరి 21 : వాహనదారులు నిబంధనలను పాటించాలని జిల్లా రవాణాశాఖా అధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆర్టీవో కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వాహనదారులు హెల్మెట్, సీటు బెల్టు పెట్టుకో వాలని సూచించారు. రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్‌నెస్, పర్మిట్ పత్రాలు వెంట ఉండాలన్నారు. నూతన చట్టం ప్రకారం ఎక్కడైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా బాధిత కుటుంబానికి ప్రభుత్వమే నష్ట పరిహారం అందిస్తుందన్నారు. వాహనదారులు పెండింగ్ లేకుండా చలాన్లు చెల్లించాలని తెలిపారు.

ఏఆర్ కానిస్టేబుళ్లకు శిక్షణ ప్రారంభం

డిచ్‌పల్లి, ఫిబ్రవరి 21 : డిచ్‌పల్లిలోని రాష్ట్ర ప్రత్యేక పోలీస్ ఏడో బెటాలియన్‌లో కమాండెంట్ రాంప్రకాశ్ ఆధ్వర్యంలో ఎస్‌సీటీపీసీఎస్(ఏఆర్) -సైబరాబాద్ 2024 బ్యాచ్ (9) కానిస్టేబుళ్లకు 9 నెలల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కామారెడ్డి జిల్లా ఎస్పీ సీహెచ్.సింధూశర్మ హాజరై మాట్లాడారు. ఏడో బెటాలియన్ 2002లో బెటాలియన్ ట్రైనింగ్ సెంటర్‌గా గుర్తించారని, ఇప్పటివరకు ఇక్కడ 12 బ్యాచ్‌లు శిక్షణ పొందాయని తెలిపారు. 13వ బ్యాచ్‌లో సైబరాబాద్ ఏఆర్ పోలీస్ విభాగానికి చెందిన 278 ఎస్‌సీటీపీసీఎస్‌లు శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు. అసిస్టెంట్ కమాండెంట్ కె. భాస్కర్‌రావు పర్యవేక్షణలో అనుభవజ్ఞులైన 36 మంది శిక్షకులు వీరికి శిక్షణ ఇస్తారని చెప్పారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్స్ సి. అంజనేయరెడ్డి, కె. భాస్కర్‌రావు, ఏవో హంసరాణి, యూఎంవో అనుపమ, ఆర్‌ఐలు పి.వెంకటేశ్వర్లు, ఎం. నరేశ్, ఆర్‌ఎస్సైలు, సిబ్బంది, మినిస్ట్రీరియల్, ఎస్‌సీటీపీసీలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ సింధూశర్మ

విదేశీ ఉన్నత విద్య స్కాలర్‌షిప్‌నకు దరఖాస్తు చేసుకోవాలి

కామారెడ్డి, ఫిబ్రవరి 21 : తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే పేద మైనార్టీ (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, జైన్, పార్శి) విద్యార్థులు సీఎం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023 సంవత్సరంలో ప్రవేశాలకు సంబంధించి విదేశీ విశ్వవిద్యాలయాల్లో పోస్టు గ్రాడ్యుయే ట్ లేదా డాక్టరేట్ కోర్సులు చదివేందుకు స్కాలర్‌షిప్‌లు లేదా ఫైనాన్షియల్ అసిస్టెంట్ మంజూరుకు ఆన్‌లైన్ ద్వారా వరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అన్ని అర్హత ప్రమాణాలు కలిగి, విదేశీ విశ్వవిద్యాలయాల్లో పోస్టు గ్రాడ్యుయేట్ లేదా డాక్టరేట్ కోర్సుల్లో ఆగస్టు 1,2023 నుంచి డిసెంబర్ 31,2023లో పర్మిషన్ తీసుకున్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో www.telanganaepass.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వార్షిక ఆదాయం 5 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హత ఉన్న విద్యార్థులు మార్చి 23వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు కలెక్టరేట్‌లోని రూం నంబర్ 222 మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయం లేదా 8096973346 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

వరి పంట పరిశీలన

బీబీపేట్, ఫిబ్రవరి 21 : మండలంలోని మాందాపూర్‌లో సాగు చేస్తున్న వరి పంటను ఏఈవో సాగర్ బుధవారం పరిశీలించా రు. పంటలో కాండం తొలుచు పురుగును గుర్తించి వాటి నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. యూరియా వాడకం తగ్గించాలని లేనిచో అగ్గి తెగులు కూడా ఆశించే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

పీఎం విశ్వకర్మ యోజనపై అవగాహన

బాన్సువాడ టౌన్, ఫిబ్రవరి 22 : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పీఎం విశ్వకర్మ యోజన పథకం ఎంపికపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ హాజరై మాట్లాడారు. కుల వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారు ఈ పథకానికి అర్హులని తెలిపారు. ఇప్పటి వరకు బాన్సువాడ మున్సిపల్ పరిధిలో 680 మంది దరఖాస్తు చేసుకున్నారని, విచారణ చేపట్టి అర్హులను ఎంపిక చేయాలని సం బంధిత అధికారులకు సూచించారు. ఈ పథకం ద్వారా అర్హులకు రూ.లక్ష రుణ సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ గంగాధర్, కమిషనర్ అలీం, అధికారులు పాల్గొన్నారు.

హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలి

కామారెడ్డి, ఫిబ్రవరి 21 : టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు డ్రాయింగ్, టైలరింగ్ ఎంబ్రాయిడర్ లోయర్, హయ్యర్ గ్రేడ్ పరీక్షల కోసం హాల్‌టికెట్‌లు డౌన్‌లోడ్ చేసుకోవాలని డీఈవో రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు 24 నుంచి 27వ తేదీ వరకు ఉంటాయని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ హాల్ టికెట్‌లను www.bse.telangana. gov.in నుంచి అభ్యర్థి పేరు, పుట్టిన తేదీని నమోదు చేసి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.

నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలి

దోమకొండ, ఫిబ్రవరి 21 : వేసవి కాలంలో గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని ఎంపీడీవో తిరుపతిరెడ్డి అన్నారు.ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లతో బుధవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామాల్లో 100 శాతం ఇంటి పన్ను వసూలు చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఏపీవో రజనీ, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

నస్రుల్లాబాద్, ఫిబ్రవరి 21 : మండలంలోని మైలారం గ్రామంలో శ్రీకృష్ణ ఆలయ నిర్మాణానికి బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పెర్క శ్రీనివాస్ బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీకృష్ణ ఆల యం గ్రామ యాదవ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో నిర్మించనున్నారన్నారు. మాజీ సర్పంచ్ సాయిరాం యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మహేందర్, గ్రామస్తులు రమేశ్, రాములు, లక్ష్మయ్య, ఆనంద్, ధర్మయ్య, గంగారాం పాల్గొన్నారు.

మొక్కలు ఎండిపోకుండా చూసుకోవాలి

బాన్సువాడ రూరల్, ఫిబ్రవరి 21 : వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో బషీరుద్దీన్ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందికి సూచించారు. మండలంలోని సోమేశ్వర్, దేశాయిపేట్, పోచారం గ్రామాల్లో నర్సరీలను బుధవారం పరిశీలించారు. ఆయన వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శులు రవి, సచిన్, నర్సింహులుఉన్నారు.

శ్రీరామాలయ కమిటీ ఎన్నిక

నస్రుల్లాబాద్, ఫిబ్రవరి 21 : నస్రుల్లాబాద్ మండల శ్రీరామాలయ నూతన కమిటీని బుధవవారం ఎన్నుకున్నారు. చైర్మన్‌గా నారాయణ, వైస్ చైర్మన్‌గా శ్రీనివాస్, కార్యదర్శిగా శ్రీనివాస్, క్యాషియర్‌గా యాదగిరి గౌడ్, సభ్యులుగా చౌదరి, శివప్రసాద్, విఠల్, రాజు, మల్లేశ్, సాయాగౌడ్, మహేందర్‌గౌడ్ తదితరులును ఎన్నుకున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

24న మండల సర్వసభ్య సమావేశం

పిట్లం, ఫిబ్రవరి 21: మండల సర్వసభ్య సమావేశాన్ని 24వ తేదీన ఎంపీపీ కవిత అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కమలాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించే సమావేశానికి సభ్యులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

పిట్లం, ఫిబ్రవరి 21: మండలకేంద్రానికి చెందిన ఆరేటి యాదగిరి రెండు నెలల క్రితం తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. పూర్తి వివరాలతో పిట్లం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్సై నీరేశ్ వివరాలను సీఈఐఆర్ యాప్‌లో అప్‌లోడ్ చేసి ఫోన్ ఆచూకీ కనుగొని స్వాధీనం చేసుకున్నారు. బాధితుడికి ఏఎస్సై లింబాద్రి బుధవారం అందజేశారు.

ఈ-కేవైసీపై రైతులకు అవగాహన

వివరాలు నమోదు చేయించుకుంటున్న ఏఈవో

డోంగ్లీ, ఫిబ్రవరి 21: ఈ-కేవైసీపై గ్రామాల్లోని రైతులకు వ్యవసాయాధికారులు అవగాహన కల్పిస్తున్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి డబ్బులు రైతు బ్యాంకు ఖాతాలో జమ కావాలంటే.. ఈ-కేవైసీ తప్పకుండా అప్‌డేట్ చేసుకోవాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. డోంగ్లీలో ఏఈవో గజానంద్ బుధవారం పర్యటించారు. డోంగ్లీ క్లస్టర్ పరిధిలో 25మంది రైతులు ఈ - కేవైసీ చేయించుకోలేదని, వారందరూ తప్పకుండా ఈ-కేవైసీ చేయించుకోవాలని సూచిస్తున్నారు.

THE PRIMARY AGRICULTURE CO-OPERATIVE SOCIETY KAREGAON - KAMAREDDY DISTRICT C.T.N NO. 01/CW/PACS WORKS/2023-24.

1	Name of the work	CONSTRUCTION OF PACS OFFICE BUILDING AT KAREGAON (V) PITLAM (M) IN KAMAREDDY DIST.
2	Approximate value of work (Rs.in Lakhs) 20100/-	20.14
3	1% EMD DD in favour of CEO, PACS KAREGAON	20100/-
4	Cost of tender schedule	1500/-
5	Date of Receipt of applications and issue of tender schedules	21-02-2024 T 27-02- 2024 upto 2.00 PM
6	Date of reciept of tenders	27-02-2024 AT 3.30 PM
7	Date of opening of Tenders	27-02-2024 upto 3.00 PM
8	Period of completion	90 DAYS
9	Class of contractor firm elgible for tendering	Class-V (civil) & above As per GO MS No. 941 & CAD dt. 1-07-03 & its amendments.

Note: 1. If the Office happens tobe closed on the dates specified above the respective activity will be performed at the designated time on the next working day without any notification.
2. Any other details can be had from the office of the Chief Executive Office PACS KAREGAON in office hous.
3. Any Reason the PACS KAREGAON will have the Rights and Powers for Cansalisation.

Sd/- Chief Executive Officer, PACS KAREGAON

నిజాంసాగర్ నుంచి నీటి విడుదల పెంపు

నిజాంసాగర్, ఫిబ్రవరి 21: నిజాంసాగర్ ఆయకట్టు కింద సాగవుతున్న యాసంగి పంటల కోసం ప్రధాన కాలువ ద్వారా ఈనెల 20వ తేదీన ఐదో విడుత నీటిని విడుదలను 1,800 క్యూసెక్కుల చొప్పున ప్రారంభించారు. ఆయకట్టు అవసరాలకు అనుగుణంగా నీటి విడుదలను బుధవారం 2,105 క్యూసెక్కులకు పెంచినట్లు ఏఈ శివప్రసాద్ తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగుల (17.80 టీఎంసీల)కు గాను ప్రస్తుతం 1398.42 అడుగుల (9.73 టీఎంసీల) నీరు నిలువ ఉన్నదని ఏఈ తెలిపారు.

రేపు జిల్లా కబడ్డీ జట్ల ఎంపిక

కామారెడ్డి, ఫిబ్రవరి 21 : కామారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కబడ్డీ జట్లను శుక్రవారం ఎంపిక చేయనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంగా వెంకటేశ్వర్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా కేంద్రంలోని లయోలా పాఠశాలలో సీనియర్స్ పురుషుల కబడ్డీ క్రీడా ఎంపికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.
ఎంపికైన వారు మార్చి 2 నుంచి 4 వరకు నాగార్జునసాగర్‌లోని ఫైలాన్ కాలనీలో నిర్వహించే 70వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల కబడ్డీ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. ఎంపికలో పాల్గొనే వారు 85 కేజీలలోపు బరువు ఉండాలని, ఆధార్ కార్డును తప్పనిసరిగా తీసుకొని రావాలని పేర్కొన్నారు. సెలక్షన్‌లో పాల్గొనే క్రీడాకారులు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బాణాల భాస్కర్‌రెడ్డికి రిపోర్టు చేయాలని లేదా 9398571110 ఫోన్ నంబర్‌ను సంప్రదించాని తెలిపారు.

బిచ్కుందను మున్సిపాలిటీగా మారుస్తాం

జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతా రావు

బిచ్కుంద, ఫిబ్రవరి 21: బిచ్కుందను మున్సిపాలిటీగా మారుస్తామని, రెండు నెలల్లో ఉత్తర్వులు వస్తాయని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. బిచ్కుందలోని శాంతి మున్నూరుకాపు సంఘంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మున్నూరుకాపు కులస్తులు రాజకీయంగా ఎదగాలని సూచించారు. మున్నూరుకాపులకు కార్పొరేషన్ ఏర్పాటు విషయమై రాష్ట్ర స్థాయిలో చర్చ జరుగుతున్నదని, త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యరూపం దాలుస్తుందని తెలిపారు. నియోజకవర్గంలోని నిజాంసాగర్, కౌలాస్ నాలా ప్రాజెక్టుల ద్వారా ప్రస్తుతం 13వేల ఎకరాలకు సాగునీరు అందుతున్నదని, పెండింగ్ పనులను పూర్తిచేసి లక్షా20వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. బిచ్కుందలోని వంద పడకల దవాఖానలో ప్రభుత్వం త్వరలో వైద్యులను నియమిస్తుందని తెలిపారు. బిచ్కుందలో సెంట్రల్ లైటింగ్ పనులు కూడా త్వరలో ప్రారంభం అవుతాయని తెలిపారు. అనంతరం బిచ్కుంద ప్రభుత్వ జూనియర్ కాలేజీ వార్షికోత్సవంలో ఆయన పాల్గొని విద్యార్థులకు చదువు ప్రాముఖ్యతను వివరించారు. పలువురు విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని రోగులకు మందులను అందజేశారు. కార్యక్రమాల్లో బిచ్కుంద ఎంపీపీ అశోక్ పటేల్, సొసైటీ చైర్మన్ నాల్చార్ బాలు, వైస్ చైర్మన్ యాదారావు, పుల్కల్ సొసైటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాల్చార్ రాజు, నాయకులు జయప్రదీప్, విఠల్‌రెడ్డి, పాషా, దర్పల్ గంగాధర్, నూకల రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్రోఫీని అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

సీసీ రోడ్డు నిర్మాణాలు ప్రారంభం

డోంగ్లీ, ఫిబ్రవరి 21: మండలంలోని మాదన్‌హిప్పర్గా గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతా రావు గ్రామాభివృద్ధి కోసం రూ.ఐదు లక్షల నిధులను కేటాయించగా.. సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి రాచప్ప, నాయకులు ఉమాకాంత్ పాటిల్, లక్ష్మణ్‌పాటిల్ బచావర్ తదితరులు పాల్గొన్నారు.

మాదన్‌హిప్పర్గాలో పనులను ప్రారంభిస్తున్న ప్రత్యేకాధికారి రాచప్ప

గొల్లపల్లిలో..

రామారెడ్డి, ఫిబ్రవరి 21: మండలంలోని గొల్లపల్లిలో రూ.ఐదు లక్షల ఎన్ ఆర్‌ఈజీఎస్ నిధులతో చేపట్టే సీసీ రోడ్డు పనులను జడ్పీటీసీ నారెడ్డి మోహన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముత్తినేని రవీందర్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గీరెడ్డి మహేందర్‌రెడ్డి, కిషన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నాసాగర్ గ్రామంలో..

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 21: మండలంలోని అన్నాసాగర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులను నాయకులు బుధవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు రూ.లక్ష నిధులను మంజూరు చేయడంతో గ్రామంలోని ఒకటో వార్డులో సీసీ పనులను ప్రారంభించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కిరణ్‌తేజ, గురుప్రతాప్, అజహర్‌ఖాద్రి, గంగారెడ్డి, సాయిబాబా, భీమయ్య, మహేశ్, మల్లయ్య పాల్గొన్నారు.

లచ్చాపేటలో..

మాచారెడ్డి, ఫిబ్రవరి 21 : మండలంలోని లచ్చాపేటలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ప్రారంభించారు. నిధులు మంజూరుకు సహకరించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు రాజిరెడ్డి, అంజాగౌడ్, లింగం, మక్బూల్, హుస్సేన్, నాజర్, రమేశ్, శేకర్, నరేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆలయంలో పూజాసామగ్రి దుకాణానికి వేలం

మద్నూర్, ఫిబ్రవరి 21: మండలంలోని సలాబత్‌పూర్ ఆంజనేయస్వామి ఆలయంలో పూజాసామగ్రి దుకాణానికి బుధవారం వేలం నిర్వహించారు. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ ఆధ్వర్యంలో వేలం నిర్వహించగా.. ఏడుగురు పాల్గొన్నారు. కృష్ణ అనే భక్తుడు రూ.ఐదులక్షల నాలుగు వేలకు దుకాణాన్ని దక్కించుకున్నాడు. గత ఏడాది కంటే రూ.53వేల ఆదాయం అధికంగా వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు. వేలంలో ఆలయ ఈవో శ్రీధర్, సిబ్బంది వేణు, కల్పన తదితరులు పాల్గొన్నారు.

వేలం నిర్వహిస్తున్న అధికారులు

దివ్యాంగులకు ఫిజియోథెరపీ

పెద్దకొడప్‌గల్, ఫిబ్రవరి 21: మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో దివ్యాంగ చిన్నారులకు బుధవారం ఫిజియోథెరపీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విశాలాక్షి మాట్లాడుతూ.. అంగ వైకల్యం ఉన్న చిన్నారులను హేళన చేయొద్దని, ఆదరించాలని సూచించారు. దివ్యాంగులకు చేయించాల్సిన వ్యాయామాలను తల్లిదండ్రులకు వివరించారు. హెచ్ఎం విఠల్, ఉపాధ్యాయులు బలరాం, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కామారెడ్డి శాఖ, 5-3-53, ఎన్‌హెచ్-7 రోడ్డు, కామారెడ్డి, ఫోన్ నం. 08468-293355

సేఫ్ డిపాజిట్ లాకరు అద్దెకు తీసుకున్నవారికి నోటీసు

సేఫ్ డిపాజిట్ లాకర్స్ అద్దెకు తీసుకున్నవారు వారి పేర్లకు ఎదురుగా తెలిపిన నంబర్లు కలిగిన వారికి సమాచారం కొరకు ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా, వారు వార్షిక అద్దె ఛార్జీలు చెల్లించుటలో విఫలమైనారు మరియు నోటీసులు/రిమైండర్లు చేసినప్పటికీ చెల్లింపు జరగలేదు. ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులలోగా బ్యాంక్‌కు అద్దె ఛార్జీలు చెల్లించనట్లయితే, బ్యాంక్ లీజు అగ్రిమెంట్ క్రింద నిబంధన ఇన్‌వోక్ చేస్తుంది మరియు అద్దెదారుల స్వంత నష్టపూచీ మరియు వ్యయాల వద్ద లాకర్లు పగులగొట్టబడతాయి. లాకర్ అద్దె బకాయిలు & లాకర్లు పగులగొట్టుటకు సంబంధించిన ఖర్చులు & ఇతర అనుషంగిక వ్యయాలు లాకర్లు పగులగొట్టి తెరిచిన తరువాత లాకర్‌లో ఉన్న ఆర్టికల్స్, నగలు, ఏవేని ఐటంలు మొదలగునవి అమ్మకం/వేలం విధానం ద్వారా రాబట్టుకోబడతాయని తెలియజేయడమైనది.

క్ర. సం.	క్యాబినెట్ ఐడి	లాకర్ ఐడి	లాకర్ హోల్డర్ పేరు & చిరునామా	అద్దె బకాయి రూ.లలో
1	1	29	మహమ్మద్ అబ్దుల్ సమద్, తండ్రి అబ్దుల్ రహీమ్ ఇంటి నం. 5-3-433, విద్యానగర్ కాలనీ, కామారెడ్డి	3717
2	1	67	ఎండి ఇర్ఫానా బేగం, తండ్రి మొహమ్మద్ ఈర్షాదుద్దీన్, కేరాఫ్: శ్రీహరి, ఇంటి నం. 6-88/23, ఎఫ్‌సిఐ కాలనీ, పవర్ హౌస్ వెనుక, బోర్గాన్(పి), నిజామాబాద్	25885
3	2	13	అబ